# మీ హక్కుల గురించి తెలుసుకోండి

అమెరికాలో పనిచేస్తున్నప్పుడు
మీ హక్కుల గురించి తెలియజేసే సమాచార పుస్తకం.

నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్
హాట్‌లైన్ **1-888-373-7888**
(అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మాత్రమే).











## మీ హక్కుల గురించి తెలుసుకోండి !

అమెరికాలో జీవితం మీకో కానుకలా వుంటుందని మా విశ్వాసం. ఇక్కడ నివసిస్తున్న సమయంలో ఏవైనా అనివార్య పరిస్థితులు ఎదురైనప్పుడు సాయం పొందే హక్కు మీకుంటుంది.
కింది హక్కులన్నీ మీకుంటాయి :

- సహేతుకమైన వేతనాల చెల్లింపుల
- వివక్ష నుంచి స్వేచ్ఛ
- లైంగిక వేధింపులు, లైంగిక దోపిడీల నుంచి రక్షణ
- సురక్షితమైన, ఆరోగ్యకరమైన పనిప్రదేశం
- ప్రభుత్వం, వలస, కార్మిక సంఘాల నుంచి సాయం కోరే హక్కు
- ఇబ్బందికరమైన ఉద్యోగ పరిస్థితుల నుంచి బయటపడే హక్కు

మీరేదైనా వివక్షను ఎదుర్కొన్నట్లయితే నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ హాట్‌లైన్ నెం. (1-888-373-7888)ను (అమెరికాలో మాత్రమే) సంప్రదించవచ్చు. హెల్ప్ అని 233733 నెంబరుకు మెసేజ్ పంపవచ్చు. లేదా nhtrc@polarisproject.org కి ఈ మెయిల్ పంపవచ్చు.

సుమారు 200 భాషలు తెలిసిన శిక్షణ పొందిన సహాయకులు నిరంతరం మీకు సాయం చేసేందుకు అందుబాటులో ఉంటారు. మీరు వారికి మీ పేరు చెప్పాల్సిన, లేదా మీ గుర్తింపు కార్డు చూపించాల్సిన అవసరమే లేదు. ఇంకా వివరాలకు www.trafficking resourcecenter.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

మీరేదైనా తక్షణ ప్రమాదంలో వున్నట్లయితే పోలీసుల సాయం కోసం 911 నెంబరుకు (అమెరికా పరిధిలో) ఫోన్ చేయవచ్చు. మీ  అత్యవసరత, మీరున్న ప్రదేశం, మీ ఫోన్ నెంబరును వారికి తెలియజేయండి. మీకు ఇంగ్లీషు రాని పక్షంలో దుబాసీ సాయాన్ని కోరండి. పోలీసులు రాగానే వారికి ఈ కరపత్రాన్ని చూపి మీకు కలిగిన ఇబ్బందిని తెలియచేయండి.

మీకు-ఎ-3, జి-5, హెచ్.జె. నాటో-7, లేదా బి-1 వంటి దేశీయ వలసేతర వీసా ఉన్నట్లయితే, వీసా ఇంటర్‌వ్యూ సమయంలో ఈ కరపత్రాన్ని మీకిస్తారు. మీకు వీసా అందకముందే .... కాన్సులర్ అధికారి ఒకరు మీకీ డాక్యుమెంటు అందిందని, దీనిని మీరు చదవారని, అర్థం చేసుకున్నారని ధృవీకరించుకోవాల్సి వుంటుంది. ఇలా జరగని పక్షంలో కాన్సులర్ అధికారే మీకు ఈ డాక్యుమెంటును అందించి, ఇందులోని విషయాలను మీచో చర్చించాలి. దీంతోపాటు, ఈ కరపత్రంలోని సమాచారానికి సంబంధించి మీకెలాంటి సందేహాలున్నా వాటికి ఈ అధికారి జవాబివ్వాల్సి వుంటుంది.

## వీసా స్టేటస్‌తో సంబంధం లేకుండా మీకుండే హక్కులు

మీ హక్కులు ఉల్లంఘించబడినట్లు మీరు విశ్వసించినట్లయితే, మీరు ఒక ప్రభుత్వ ఏజెన్సీకి కానీ, యూనియన్‌కి కానీ, స్వచ్ఛంధ సంస్థలకు కానీ, మీకు సహకరించగల ఏ ఇతర సంస్థకైనా కానీ ఫిర్యాదు చేయవచ్చు. మీరు ఇంగ్లీషు మాట్లాడలేని పక్షంలో దుబాసీ సాయం కోరండి.

### 1) సరైన వేతనం పొందే హక్కు

మీరు చేసిన పనికి తగిన వేతనాన్ని అందుకునే హక్కు మీకుంది.

ఎక్కువ శాతం ఉద్యోగాల్లో సమాఖ్య నిర్ణయించిన న్యాయపరమైన కనీస వేతనాన్ని స్పాదించుకునే హక్కు మీకుంటుంది. సమాఖ్య ప్రస్తుత కనీస వేతనాల సమాచారం కోసం www.dol.gov/whd/minimumwage.htm వెబ్‌సైటన్ సందర్శించవచ్చు.

కింది పరిస్థితుల్లో మీరు సమాఖ్య నిర్ణయించిన వేతనాల కంటే ఎక్కువ వేతనం పొందవచ్చు.

అత్యధిక కనీస వేతనం లభించే దేశం, రాష్ట్రం, లేదా నగరంలో మీరు నివసిస్తున్నట్లయితే,

మీ ఉద్యోగ ఒప్పందం వీసా ప్రోగ్రామ్ ప్రకారం అత్యధిక వేతనం చెల్లించాల్సిన వున్నప్పుడు

మీరు వారానికి 40 గంటలకు మించి పని చేస్తున్నట్లయితే, మీకు గంటకు జరిపే చెల్లింపు మొత్తానికి ఒకటిన్నర రెట్లు అదనంగా ఓవర్‌టైమ్ వేతనాన్ని చెల్లించాల్సి వుంటుంది. ఉదా :- మీ గంటవారీ వేతనం 10 డాలర్లయితే, వారానికి 40 పనిగంటల తర్వాత చేసే ప్రతి గంట పనికి మీ యజమాని మీకు 15 డాలర్లు అదనంగా చెల్లించాల్సి రావచ్చు.

ఒకవేళ మీ యజమాని మీ పేచెక్ ద్వారా డబ్బు తీసుకుంటున్నారంటే మీ వేతనంలో కత్తిరింపు జరుగుతోందని అర్థం. మీ పేచెక్ నుంచి మినహాయించబడుతున్న ప్రతి మొత్తానికీ మీ యజమాని మీకు సమాచారం ఇవ్వాల్సి వుంటుంది. ఈ మినహాయింపుల ద్వారా ... చట్టపరంగా మీకు జరపాల్సిన కనీస వేతనం కంటే తక్కువ చెల్లింపు జరపడం చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. సాధారణంగా యూనిఫారాలు, భద్రతా ఉపకరణాలు, పనిముట్లు, కొన్ని వస్తువుల సరఫరా, పరికరాలు, నియామక ఫీజుల్లాంటి ఖర్చులను మీ వేతనం నుంచి మినహాయించుకోరాదు. కొన్ని వీసా కేటగిరీల ప్రకారం కంపెనీ ఉద్యోగికి గృహవసతిని కూడా కల్పించాల్సి వుంటుంది.

- మీరు ఎంచుకున్న ఆరోగ్య భీమా సదుపాయాలు, యూనియన్ చెల్లింపులు, మీరు అడ్వాన్స్ రూపంలో తీసుకునే వేతనాలను మినహాయించుకునే చట్టపరమైన హక్కు కంపెనీకి వుంటుంది. కోర్టు ఆదేశాల మేరకు ఇవ్వాల్సిన భరణాలు, పిల్లలకివ్వాల్సిన డబ్బు, దివాళా వ్యవహారాలకు సంబంధించిన మొత్తాల్ని మినహాయించుకునే హక్కు మీ యజమానికి వుంటుంది. నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్నవారు కొన్ని మినహాయింపులతో అమెరికా సమాఖ్య, రాష్ట్రాల ఉపాధి పన్నులు చెల్లించాల్సి వుంటుంది. సాధారణంగా యజమానులు సామాజిక భద్రత, ఆరోగ్య పన్నులతోపాటు ఉపాధి పన్నును కూడా మీ పేచెక్ నుంచే మినహాయిస్తుంటారు.

**చిట్కాలు (టిప్స్)**

మీ భవిష్యత్ అవసరాల కోసం ఈ కరపత్రాన్ని మీతోపాటు అమెరికాకు తెచ్చుకోండి.



**చిట్కాలు (టిప్స్)**
అమెరికాలో మీరుండే వ్యవధిని బట్టి మీరు ఆరోగ్యభీమా చేయించుకోవాల్సి వుంటుంది. ఆరోగ్య భీమా ఖర్చుల్ని తగ్గించుకోవడానికి ఆర్థిక సహకారం కోరే హక్కు కూడా మీకుంటుంది.

**2) వివక్ష నుంచి రక్షణ పొందే హక్కు**

- మీ వయసు 40 ఏళ్లు దాటడం, లేదా లింగం, జాతీయత, రంగు, జెనిటిక్ సమాచారం (కుటుంబ ఆరోగ్య చరిత్రతో సహా) మొదలైన ఏ రూపాల్లోనైనా మీ యజమాని మీపై వివక్ష చూపడం చట్టవ్యతిరేక చర్యల కిందికి వస్తుంది.

- మీరు మహిళ అనో, గర్భవతి అనో, బాలింత అనో - ఏ కారణంతోనూ మీపై మీ యజమాని వివక్ష చూపే వీల్లేదు.

**3) లైంగిక వేధింపులు, లైంగిక దాడుల నుంచి స్వేచ్ఛగా వుండే హక్కు**

- మీ యజమాని మిమ్మల్ని లైంగిక వేధింపులకు గురిచేయడం, లేదా ఎటువంటి లింగపరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయం చట్టప్రకారం నేరం.

- మీ యజమాని మీపై లైంగిక దోపిడీకి పాల్పడడం నేరం. ఇంకా ....

-సంభోగంలో పాల్గొనాలని మీపై ఒత్తిడి తేవడం
-అసభ్యంగా మిమ్మల్ని తాకడం
-తనతో సంభోగించమని మిమ్మల్ని ఒత్తిడి చేయడం, నమ్మబలకడం, బలాత్కారానికి గురిచేయడం...
కూడా నేరం కిందకే వస్తాయి.

## 4) ఆరోగ్యకరమైన, సురక్షితమైన పని ప్రదేశం మీ హక్కు

అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగిగా మీకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ప్రదేశంలో పనిచేసే హక్కుంది.

**వైద్య సదుపాయాలు** : పనిచేసే ప్రదేశంలో తగిలే గాయాలు, ఏర్పడే అనారోగ్యాల గురించి యజమానికి రిపోర్టు చేసే హక్కు మీకుంది. పని ప్రదేశంలో మీకేవైనా గాయాలైనా, అనారోగ్యం పాలైనా మీరు వైద్యసాయం కోరవచ్చు. సాధారణంగా పని ప్రదేశంలో ఏర్పడే అనారోగ్యాలకు మీరు పనిచేస్తున్న సంస్థ మీకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందిస్తుంది. కొన్ని సందర్భాల్లో ... అనారోగ్యం కారణంగా మీరు కోల్పోయిన వేతనంలో కొంత భాగాన్ని యజమాని నుంచి పొందే హక్కు మీకుంటుంది. ఇందుకోసం మీరు పనిచేస్తున్న రాష్ట్రంలో ఉద్యోగులకు నష్టపరిహారం కింద దరఖాస్తు చేసుకోవచ్చు.

**చిట్కాలు (టిప్స్)**
అమెరికాకి బయలుదేరేముందు వలస ఉద్యోగులకు సాయమందించే సంస్థలు లేదా గతంలో ఉద్యోగులుగా పనిచేసినవారి సూచనలు తీసుకోండి. మీరు అమెరికాలో వున్న సమయంలో మీకేవైనా సమస్యలు, సందేహాలుంటే సంప్రదించాల్సిన వ్యక్తులు, సంస్థల పేర్లు, ఫోన్ నెంబర్లను మీరు వారి నుంచి పొందవచ్చు.



**భద్రతా ఉపకరణాలు** : మీరు పనిచేస్తున్న ప్రదేశంలో పురుగు మందులు, ఎరువులు, విషరసాయనాలు వున్నట్లయితే, వాటి నుంచి మీకు రక్షణ కల్పించే చేతి తొడుగులు, శ్వాస పరికరాలను మీ యజమాని మీకు ఏర్పాటు చేయాల్సి వుంటుంది.

**శిక్షణ** : మీరు పనిచేసే ప్రదేశంలో ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి అనువైన విధానాలు, శిక్షణ, సమాచారం పొందే హక్కు మీకుంది. ఆ శిక్షణ కూడా మీ యజమాని మీకు అర్థమైన భాషలో, యాసలో ఇవ్వవలసి ఉంటుంది.

**వసతి** : ఒకవేళ మీ యజమాని మీకు గృహవసతి కల్పిస్తున్నట్లయితే అది పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండాలి. పనిగంటల్లేని సమయంలో ఇంటినుంచి బయటికి స్వేచ్ఛగా సంచరించే హక్కు మీకుంటుంది.

**శౌచాలయాలు** : బాత్‌రూములు పరిశుభ్రంగా వుండడంతోపాటు అవి అందుబాటులో వుండాలి. అవసరమైన సమయాల్లో వీటిని ఉపయోగించుకునేందుకు అనువైన సదుపాయాల్ని యజమాని ఏర్పాటు చేయాలి.

**సురక్షిత మంచినీరు** : తాగడానికి సురక్షితమైన మంచినీరు పొందే హక్కు మీకుంది.

**సబ్బులు, శుభ్రమైన నీరు** : పని ప్రదేశంలో మీ చేతుల్ని సబ్బు, శుభ్రమైన నీటితో శుభ్రపరచుకునే హక్కు మీకుంటుంది. ముఖ్యంగా పురుగు మందులు, ఎరువుల (వీటి వినియోగంతో పండించిన కూరగాయలతో సహా) వినియోగం వున్నచోట పని చేస్తున్నప్పుడు ఇది తప్పనిసరి.

**అత్యవసర వైద్యం** : పనిప్రదేశంలో కలిగే అనారోగ్యాలు, గాయాల గురించి సాధ్యమైనంత త్వరగా సంబంధిత విభాగానికి తెలియజేయండి. మీ చికిత్సకు అవసరమైన పేపర్ వర్క్ చేయడానికి ఇది తప్పనిసరి. వైద్యుల వద్ద, ఆసుపత్రిలో, క్లినిక్‌లో - మీరెక్కడున్నా మీ అనారోగ్యం లేదా గాయాలకు సంబంధించి కాగితాలపై వున్న సమాచారం కాపీని తీసుకోండి.



ఒకవేళ మీరు పురుగులు మందులు, ప్రమాదకరమైన రసాయనాల మధ్య పనిచేస్తున్నట్లయితే...
ఏ తరహా రసాయనాలతో మీరు పనిచేస్తున్నారో వాటి గురించి తెలుసుకుని, అర్థం చేసుకునే హక్కు మీకుంటుంది. ఇందుకు అవసరమైన శిక్షణను మీ యజమాని మీకు తన సొంత ఖర్చులపై అందించాల్సి వుంటుంది.

ఏ ప్రదేశంలో ఎప్పుడు రసాయనాలు చల్లి వుంటాయో, ఆ ప్రాంతానికి వెళ్లడం ఎప్పుడు సురక్షితమో మీ యజమాని మీకు సమాచారం ఇవ్వాల్సివుంటుంది. ఫలితంగా ప్రమాదాల్ని నివారించే వీలుంటుంది. పురుగు మందులు చల్లిన ప్రదేశాలలో సంచరించకండి.

## 5) ప్రభుత్వం, వలన, కార్మిక హక్కుల సంఘాల నుంచి సాయం పొందే హక్కు

కొన్ని మినహాయింపులకు లోబడి... మీ వేతనాలు, పనిచేసే పరిస్థితుల మెరుగుదల కోరుతూ మీతోటి ఉద్యోగులతో కలిసి మీ యజమానిని కోరే హక్కు మీకుంది. పని ప్రదేశంలో ఉద్యోగులందరూ సమితులుగా ఏర్పడడం, వీటిలో చేరడం, ఏదైనా సమితికి మద్ధతునివ్వడం వంటి హక్కులు కూడా మీకుంటాయి.

మీ పని ప్రదేశంలో సదుపాయాలు, వేతనాల మెరుగుదల కోసం జరిపే బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనల్లో మీరు విధి నిర్వహణలో లేని సమయాల్లో పాల్గొనవచ్చు.
మీ వీసా విషయాలతో సంబంధం లేకుండా మీకు పై హక్కులుంటాయి. మీ హక్కుల్ని మీరు ఉపయోగించుకున్నందుకు మీపై చర్యలు తీసుకునే హక్కు మీ యజమానికి వుండదు.


## 6) వేధింపులున్న ఉద్యోగ పరిస్థితుల నుంచి వైదొలగే హక్కు

పని ప్రదేశంలో తీకు వేధింపులున్నట్లయితే మీ యజమానిని మీరు రక్షణ కోరమని అడగడం మీ హక్కుల్లో అతిముఖ్యమైనది. మీ యజమానే వేధింపులకు పాల్పడుతున్నట్లయితే మీరు ఆ ఉద్యోగంలో కొనసాగాల్సిన అవసరమే లేదు.

మీరు పని చేస్తున్న కంపెనీలో ఉద్యోగం వదులుకున్నట్లయితే మీ వీసా స్టేటస్ చెల్లుబాటు ఆగిపోతుంది. వెంటనే మీరు మీ వీసా స్టేటస్‌ను కానీ, ఉద్యోగాన్ని కానీ మార్చుకోగలగాలి. ఇందుకోసంమీరు అమెరికాను వదలిపెట్టాల్సి రావచ్చు కూడా! వేధింపుల కారణంగా మీరు ఉద్యోగం విడిచిపెట్టిన అనంతరం... మీ వీసా స్టేటస్ నిలిచిపోయినా కూడా మీకు సాయం కొనసాగుతుంది.

**చిట్కాలు (టిప్స్)**
మీ యజమాని, కాంట్రాక్టర్ లేదా రిక్రూటర్ల నుంచి మీకు లభించే న్యాయపరమైన సహకారం వారికి అనుకూలమైనది కావచ్చు. సరైన సమాచారం కోసం ఒక ఇండిపెండెంట్ అటార్నీని సంప్రదించండి.

మీ యజమానిపై అధికారికంగా ఫిర్యాదు చేయడం, న్యాయపరమైన చర్యలకు వెళ్లే హక్కు మీకుంటుంది. మీరు ఉద్యోగంలో వున్నప్పుడు, లేదా ఉద్యోగం విడిచిపెట్టిన తరువాత కూడా మీరీ పని చేయవచ్చు. ఈ కారణంగా మీ యజమాని మీపై చర్యలు తీసుకోవడం, లేదా చర్యలకు ఉపక్రమించడం కూడా చట్టాన్ని ఉల్లంఘించడం కిందికే వస్తుంది.




## నాన్‌ఇమ్మిగ్రెంట్ (వలసేతర) స్టేటస్ ప్రకారం

ఏ-3, జి-5, నాటో-7, బి-1 ఉద్యోగులకు

మీ ఉద్యోగ ఒప్పందపత్రాన్ని మీ యజమాని అమెరికా చట్టాలకు అనుగుణంగా అందించాలి. గృహ ఉద్యోగులకు గంటల ప్రకారం చెల్లించే వేతనాల వివరణను ఆ ఒప్పందంలో తప్పనిసరిగా నమోదు చేయాలి. ఈ వేతనాలు అమెరికా సమాఖ్య, రాష్ట్రాలు, స్థానిక చట్టాల ప్రకారం వుండే కనీస వేతనాల కంటే ఎక్కువగా వుండాలి.

మీ యజమాని మీ ఉద్యోగ ఒప్పందాన్ని మీకు అర్థమయ్యే భాషలోనే అందించాలి. ఒప్పంద పత్రంలో వున్న విషయాలన్నీ మీకు అర్థమైన పక్షంలో మాత్రమే దానిపై సంతకం చేయండి.

**ఎ-3, జి-5, నాటో దేశాలకు చెందినవారికి అదనపు నియమాలు**

పై తరహాకు చెందిన దేశీయ ఉద్యోగుల ఒప్పంద పత్రంలో కింది అంశాలు ప్రస్తావించబడాలి.




అమెరికా చట్టాలు అన్నిటికీ లోబడి వుంటానని మీ యజమాని అంగీకరించాలి. మీకు చేసే చెల్లింపులు, విధులు, వారం వారీ పనిగంటలు, సెలవులు, అనారోగ్య సెలవులు, ఇతర సెలవుల గురించి వివరణ వుండాలి.

మీ పాస్‌పోర్టు, ఉద్యోగ ఒప్పందపత్రం, ఇంకేవైనా మీ సొంత వస్తువులను తన దగ్గర వుంచుకోబోనని మీ యజమాని అంగీకార పత్రం ఇవ్వాలి.

### హెచ్-2 తాత్కాలిక వ్యవసాయ కార్మికుల వీసాలు

కార్మికుల నియామకానికి సంబంధించి మీరు ఎవరికీ, ఎలాంటి చెల్లింపులూ జరపాల్సిన అవసరం లేదు.

మీ యజమాని మీకందించే 'పని ఒప్పందం' (వర్క్ కాంట్రాక్ట్) తప్పనిసరిగా మీకు అర్థమయ్యే భాషలో వుండాలి. అందులో మీ వేతనాలు, పనిగంటలు, ప్రయాణం, వసతి, భోజనం,వంట చేసుకునే సదుపాయాల వంటి ప్రయోజనాల గురించిన వివరాలన్నీ వుండాలి. మీ పేచెక్ నుంచి జరిపే మినహాయింపులను కూడా అందులో ప్రస్తావించాలి.

మీ వేతనాలు 'పనికి ఇంత' అనే పద్ధతికి వున్నప్పటికి కూడా, అవి హేతుబద్ధంగా వుండాలి.
మీ నివాసం నుంచి మీ పని ప్రదేశానికి వెళ్లడానికి ప్రయాణ సదుపాయాల్ని మీ యజమానే మీకు కల్పించాల్సి వుంటుంది. ఇది సాధ్యం కాని పక్షంలో మీ ప్రయాణానికయ్యే ఖర్చులనైనా మీ యజమాని మీకు చెల్లించాలి. మీ ఒప్పందం గడువులో సగం సమయం పూర్తయ్యేనాటికి ఈ ప్రయాణ భత్యాల చెల్లింపులు పూర్తికావాలి. మీ పని గడువు పూర్తయ్యే సమయానికి మీ తిరుగు ప్రయాణ ఖర్చులతో సహా మీ రోజువారీ వేతనం, మీ యజమాని తరపున మీరు ఏదైనా ఇతర ప్రాంతానికి వెళ్లి పనిచేయాల్సి వచ్చినట్లయితే ఆ ఖర్చులకు సంబంధించిన చెల్లింపులన్నీ జరపాలి. అమెరికా కనీస వేతనాల చట్టం ప్రకారం జరపాల్సిన వేతనాల కంటే మీ వేతనాలు తక్కువగా వున్నట్లయితే ... మీ వీసా, ప్రయాణ ఖర్చుల్ని మీ యజమానిమీరు విధుల్లో చేరిన తొలి వారం రోజుల్లోనే చెల్లించాలి. మీ యజమాని మీకు వసతి కల్పించిన ప్రదేశం వనుంచి మీరు పనిచేయాల్సిన ప్రాంతానికి వెళ్లడానికి మీకు ప్రయాణ సదుపాయాల్ని మీ యజమానే మీకు కల్పించాలి.

అమెరికా సామాజిక భద్రత, వైద్యచికిత్సలపై చెల్లించాల్సిన పౌరపన్నుల నుంచి హెచ్2ఎ వీసా తరహాకు చెందినవారికి మినహాయింపు లభిస్తుంది.


మీ ఒప్పంద పత్రం ప్రకారం మీకందించాల్సిన పనిగంటల్లో కనీసం 3/4వ వంతు పనిదినాల్ని ఒప్పందం గడువులోగా మీ యజమాని మీకందించాలి.

## హెచ్-2 బి వ్యవసాయేతర కార్మికుల తాత్కాలిక వీసాలు

మీ నియామకానికి సంబంధించి మీరు ఎవరికీ, ఎలాంటి చెల్లింపులూ జరపాల్సిన అవసరం లేదు.
మీ 'పని ఒప్పందం' తప్పనిసరిగా మీకర్థమయ్యే భాషలోనే వుండాలి. అందులో మీ వేతనాలు, పనిగంటలు, ప్రయాణం, వసతి, భోజనం, వంట చేసుకునే సదుపాయాల వంటి ప్రయోజనాల గురించిన వివరాలన్నీ వుండాలి. మీ పే చెక్ జరిపే మినహాయింపులను కూడా అందులో ప్రస్తావించాలి.

12 వారాల వ్యవధిలో మీకందించాల్సిన పనిగంటల్లో కనీసం 3/4వ వంతు పనిదినాల్ని ఒప్పందం గడువులోగా మీ యజమాని మీకందించాలి.

మీ వేతనాలు 'పనికి ఇంత' అనే పద్ధతిలో వున్నప్పటికి కూడా, అవి హేతుబద్ధంగా వుండాలి.



**చిట్కాలు (టిప్స్)**
మీ యజమానికి మీకు ఖచ్చితమైన సమయానికి వేతనాలు చెల్లించాలి. అమెరికాలో ఉద్యోగులకు రెండు వారాలకోసారి వేతనాలివ్వడం సాధారణ ఆనవాయితీగా వుంది.

మీ ఒప్పందం గడువులో సగభాగం పూర్తయ్యే సమయంలోగా ... మీ యజమాని మీకు విదేశం నుంచి రావడానికి మీకైన ప్రయాణ, ఇతర ఖర్చుల్ని చెల్లించేయాలి. ఒప్పందం గడువు పూర్తయినా, లేదా... అధికారికంగా మీ ఒప్పందం గడుపు ముగియకముందే మీ యజమాని మిమ్మల్ని విధుల నుంచి తొలగించినా పై ఖర్చులకు అదనంగా స్థానిక ప్రయాణ ఖర్చుల్ని కూడా చెల్లించాలి. అమెరికా కనీస వేతనాల చట్టం ప్రకారం జరపాల్సిన వేతనాల కంటే మీ వేతనాలు తక్కువగా వున్నట్లయితే... మీ వీసా ప్రయాణ ఖర్చుల్ని మీ యజమాని మీరు విధుల్లో చేరిన తొలి వారం రోజుల్లోనే చెల్లించాలి. మీ యజమాని మీకు కల్పించిన గృహవసతి వున్న ప్రదేశం నుంచి మీరు పనిచేయాల్సిన ప్రాంతానికి వెళ్లడానికి మీకు ప్రయాణ సదుపాయాల్ని మీ యజమానే మీకు కల్పించాలి.

**జె-1 ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసాలు**
అనుమతి పొందిన మీ డిఎస్ - 2019 పత్రంలో మీ కార్యక్రమం తేదీలు, ఎక్స్ఛేంజ్ కేటగిరీ, మిమ్మల్ని స్పాన్సర్ చేసినవారు, మీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ జరిగే ప్రదేశంలో మీకు ఆతిథ్యమిస్తున్నవారి వివరాలన్నీ వుంటాయి.

మీ స్పాన్సరర్ మీ కార్యక్రమానికి సంబంధించిన ఖర్చులు, నిబంధనలు, పరిమితుల గురించి మీకు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి.

**వేసవి వర్క్ ట్రావెల్**
అమెరికాలో ప్రవేశించేనాటికి మీకు ఉద్యోగావకాశం లేనట్లయితే మీ స్పాన్సరర్ మీరు ఉద్యోగం సంపాదించుకోవడానికి సహకరించాలి.

**ఇంటర్న్ లేదా ట్రెయినీ**
మీ స్పాన్సరర్ మిమ్మల్ని నేరుగా, లేదా ఫోన్ ద్వారా లేదా వెబ్‌కెమెరా ద్వారా తప్పకుండా ఇంటర్వ్యూ చేయాలి.

**చిట్కాలు (టిప్స్)**
మీరు అమెరికాకి బయల్దేరేముందే, మీ డాక్యుమెంటు... మీ పాస్‌పోర్టు, అమెరికా వీసా, మీ ఉద్యోగ ఒప్పంద పత్రం, మీ గుర్తింపు పత్రాలు ... అన్నిటినీ రెండు కాపీలు సిద్ధం చేసుకోండి. ఒక కాపీని మీ దేశంలో మీకు నమ్మకస్తులైన ఒకరికి ఇవ్వండి... ఇంకో కాపీని మీ వద్ద వుంచుకోండి.


మీ స్పాన్సరర్ మీకు ఇంటర్న్ / ప్లేస్‌మెంట్ ప్లాన్ (డిఎస్-7002) కాపీని తప్పక ఇవ్వాలి. దీనితోపాటు మీ ప్రోగ్రామ్ వివరాలు, మీకు తప్పనిసరిగా చూపించాల్సిన 32 పనిగంటల ద్వారా మీరు పొందనున్న ఆదాయం వివరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలి.

మీరు చెల్లించాల్సిన చెల్లింపులు, కట్టాల్సిన ఫీజులు, అమెరికాలో నివసించడానికి మీకయ్యే ఖర్చులకు సంబంధించి మీ స్పాన్సరర్ మీకు లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ ఇవ్వాలి.
మీకు ఆరోగ్యభీమా కవరేజ్ వుందని, ఇందుకోసం మీ స్పాన్సరర్ మీకు భీమా సదుపాయం కల్పించడం, లేదా ఇందుకోసం చెల్లింపులు జరపాల్సిన అవసరం లేదని మీ స్పాన్సరర్ స్పష్టం చేయాలి.

**అ పెయిర్**
మీకు ఆతిథ్యమిస్తున్న కుటుంబం మీరు ఏదైనా పోస్ట్ సెకండరీ సంస్థలో చేరడానికి మీకు సహకరించడంతోపాటు, ఆ తరగతుల నిమిత్తం మీకు 500 డాలర్ల మేరకు చెల్లించాల్సి వుంటుంది.
మీరు రోజుకు పది గంటులు, లేదా వారానికి 45 గంటలకు మించి పనిచేయాల్సిన అవసరం లేదు.
మీ కౌన్సిలర్ తరచూ మిమ్మల్ని, మీకు ఆతిథ్యమిస్తున్నవారినీ సంప్రదిస్తూ వుండాలి.

**మీ వలసేతర (నాన్ ఇమ్మిగ్రెంట్) వీసాలు**
ఉద్యోగం, విద్యాభ్యాసం, ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్‌లలో పాల్గొనడం ఇలా ఏదో ఒక కారణంతో అమెరికాలోనికి ప్రవేశించడానికి అమెరికా ఇచ్చే అనుమతి పత్రాన్నే వలసేతర (నాన్ ఇమ్మిగ్రెంట్) వీసా అంటారు. ఇందుకోసం మీరు విదేశాల్లోని అమెరికన్ ఎంబసీలను, లేదా కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలి. వలసేతర వీసాను పొందగానే మీరు అమెరికా ప్రయాణం కావచ్చు. అడ్మిషన్ కోసం అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులను సంప్రదించవచ్చు. మీ వీసా గడువు ముగిసిపోయినట్లయితే మీరు కొత్త వీసా తీసుకున్న తరువాతే అమెరికాకి ప్రయాణం కావాలి. మీరు అమెరికాలోకి ప్రవేశించగానే, ఇమ్మిగ్రేషన్ అధికారులు మీ పాస్‌పోర్టుపై స్టాంపు వేస్తారు. అందులోనే మీరు అమెరికా వెళ్లిన తేదీ, మీ వీసా తరహా, ఎప్పటివరకూ వీసా చెల్లుబాటులో వుంటుంది మొదలైన వివరాలను నమోదు చేస్తారు. ఐ-94 డాక్యుమెంటులో పేర్కొన్న ప్రకారం... మీ గడుపు తేదీ ముగిసేలోపే మీరు చట్టబద్ధంగా అమెరికాను విడిచిపెట్టాల్సి వుంటుంది. ఒకవేళ మీరు అమెరికాలో కొనసాగాలనుకుంటే, అమెరికా పౌరసత్వ మరియు వలస సేవల విభాగం (యు.ఎస్.సిటిజెన్‌షిప్ & ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్)ను సంప్రదించాల్సిన వుంటుంది. మరిన్ని వివరాల కోసం https://i94.cbp.dhs.gov లింక్‌ను సందర్శించండి.

**మానవ అక్రమ రవాణా**
మానవ అక్రమరవాణా బాధితులకు కొన్ని రక్షణ, ఇతర సేవలు లభించడంతో పాటు, కొన్ని పౌర ప్రయోజనాలకూ వారు అర్హులవుతారు. బలవంతంగానో, భయపెట్టో, మాయమాటలు చెప్పో పిల్లల్ని, పెద్దల్ని లైంగిక వ్యాపార వినియోగించడం చట్టరీత్యా నేరం. బలవంతంగా వ్యభిచారులుగా మార్పించడం,



**చిట్కాలు (టిప్స్)**
మీరు అమెరికాలో దిగగానే, మీ పాస్‌పోర్టు, ఇతర ప్రయాణ పత్రాలను మీకు ఎప్పుడు అందుబాటులో వుండే ఒక సురక్షితమైన ప్రదేశంలో దాచుకోండి. మీ పాస్‌పోర్టును మీ యజమాని తనతో వుంచుకోవడం చట్టరీత్యా నేరం.

నిర్బంధించడం, కూలీలుగా మార్చడం వంటి దోపిడీలకు పాల్పడేవారు అమెరికా సమాఖ్య చట్టాలు, అక్రమరవాణా నిరోధక చట్టాల ప్రకారం శిక్షలకు గురవుతారు. మనుషులను సెక్స్, లేదా కూలీ పనికేసం తీసుకునివచ్చే వారిని నేరచట్టాల ప్రకారం శిక్షించడంతోపాటు వారిపై సివిల్ చర్యలు కూడా వుంటాయి. మానవ అక్రమరవాణా పద్ధతులలో కొన్నిటిని ఈ కింద గమనించండి.

**బెదిరింపులు, భయాల ద్వారా ...**
మానవ అక్రమ రవాణాదారులు, లేదా వారికి సహకరించేవారు మిమ్మల్ని భయపెట్టడం, లేదా భయోత్పాతాలకు గురిచేయడం ద్వారా మిమ్మల్ని, మీతోపాటు ఇతరుల్ని కూడా తరలించేందుకు యత్నించేవారు ఉదా :

దాడులు చేయడం, శారీరకంగా లైదా లైంగికంగా వేధించడం,
దాడులు చేస్తామని, శారీరకంగా, లైంగికంగా వేధిస్తామని బెదిరించడం
ఇంటి వద్ద, లేదా పనిచేసే చోట మిమ్మల్ని గదిలో పెట్టి నిర్బంధించడం
మిమ్మల్ని, లేదా మీ కుటుంబ సభ్యుల్ని వెళ్లనివ్వకుండా అడ్డుకుంటే, వారిపై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. సాయం కోరవచ్చు.

ఇలా సాయం కోరినట్లయితే మిమ్మల్ని అరెస్టు చేయిస్తామని, నిర్బంధింపజేస్తామని బెదిరింపులు లేదా ఎవరైనా పారిపోవాలని ప్రయిత్నంచినా, అధికారులకు ఫిర్యాదు చేసినా, వారి సాయం కోరినా మిగిలిన కార్మికులపై దాడులు చేస్తామని బెదిరించడం, పారిపోయినవారిని ఎక్కడున్నా తిరిగి పట్టుకొస్తామని బెదిరించడం.

**అప్పులివ్వడం రూపంలో ...**
మీకు డబ్బు అప్పుగా ఇచ్చి, దానిని తీర్చడం కోసం మిమ్మల్ని కూలీ పనికి, సేవకులకు, లేదా వ్యభిచారానికి ఉపయోగించుకోవడం. కొన్ని సందర్భాల్లో అక్రమ రవాణాదారులు మీ పేరుతో అప్పుల్ని సృష్టిస్తుంటారు కూడా! ఈ రూపంలో మిమ్మల్ని కూర్మికులుగా, సెక్స్‌వర్కర్లుగా ఉపయోగించుకోవడం, మిమ్మల్ని

వెళ్లనివ్వకుండా అడ్డుకోవడం వంటి చర్యలు చట్టప్రకారం నేరం. కొందరైతే మీ అప్పుల్నీ మరీ భారీగా చూపించి, వాటిని మీరు తీర్చలేరనే వాతావరణాన్ని సృష్టించి, అప్పు తీరేంతవరకూ మిమ్మల్ని వెళ్లనివ్వకుండా అడ్డుకుంటుంటారు. ఇలాంటి మోసపూరిత చర్యలు కొన్ని కింది విధంగా వుంటాయి.

మీరు తీసుకునే అప్పును మీరు నిర్దేశిత గడువులోగా తిరిగి చెల్లించలేని పరిస్థితులు కల్పిస్తారు. మీ సంపాదన కంటే మీ అప్పులే ఎక్కువగా వుండేలా పరిస్థితుల్ని సృష్టిస్తారు.
మీరు మొదట లప్పుకున్న మొత్తాన్ని భారీగా పెంచి, మీరు అంగీకరించకున్నా అప్పు తీసుకున్నట్లుగానే చూపిస్తారు.

మీ సంపాదనను మీకివ్వకుండా అప్పుల కింద జమవేసుకుంటారు.
అప్పులు తీర్చడానికి తమ వద్ద ఎంతకాలం పనిచేయాలో మీకు వివరణ ఇవ్వకపోవడం
మీ ముందస్తు అంగీకారం లేకుండానే ... రవాణా, వసతి, ఆహారానికి డబ్బు తీసుకోవడం,
ఇంకా ....

నిబంధనల్ని అతిక్రమించారంటూ జరిమానాలు విధంచడం, ఎక్కువ ఆదాయం పొందకుండా నిరోధించడం, అవసరమైన మేరకు కార్మికులను నియమించకపోవడం, సెక్స్ వర్కర్లుగా ఉపయోగించుకోవడం మొ॥

**నిబంధనలు, నియంత్రణలు**
మానవ అక్రమ రవాణాదారులు, లేదా వారికి సహకరించేవారు కొన్ని అదుపాజ్ఞలను ఉపయోగిస్తూ, మీ తోటివారిని పని నుంచి వెళ్లిపోకుండా, ఫిర్యాదులు చేయకుండా, సాయం పొందకుండా అడ్డుకుంటుంటారు.

పాస్‌పోర్టు, వీసా, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం వంటి మీ గుర్తింపు పత్రాల్ని మీ వద్ద వుండనివ్వకుండా, తమ వద్ద వుంచుకోవడం.

మీకు ఆహారం, నిద్ర, వైద్య సహాయం వంటి సేవలందించేందుకు తిరస్కరించడం.
మీ కుటుంబం, తోటి ఉద్యోగులు, వినియోగదారులతో మాట్లాడడానికి వీల్లేకుండా చేయడం, సామాజిక, న్యాయపరమైన సేవలందించేవారిని సంప్రదించడానికి వీల్లేకుండా చేయడం, మీ పై నిఘా పెట్టడం.

**వంచనలూ, అసత్యాలూ !**
అక్రమ రవాణాదారులు, వారికి సహకరించేవారు మీకు అబద్ధాలు చెప్పూ, మోసం చేసే ప్రయత్నాలు చేస్తారు.చేయాల్సిన పని, పని గంటలు, జీవన పరిస్థితులు, సంపాదనల గురించి మీకు తప్పుడు సమాచారమిస్తారు.మంచి ఉద్యోగం ఉస్తామని నమ్మబలికి, మీరు చేయలేని పనిలోకి మిమ్మల్ని తోయడం, ఎక్కువ పనిగంటలు పని చేయించడం, వేధించే తరహా పరిస్థితులు కల్పించడం, ఇస్తామన్న వేతనం కంటే తక్కువ చెల్లించడం.
మంచి ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చి, ఆ తర్వాత మీరు చేయలేని పనుల్లోకి ప్రవేశ పెట్టడం, వ్యభిచారం వైపు తోయడం మొదలైనవి.

**చిట్కాలు (టిప్స్)**
మీపై మీ యజమాని ఏవైనా అనుచిత వ్యాఖ్యలు చేసినా, అనుచిత చర్యలు తీసుకున్నా, వాటిని వివరంగా నమోదు చేసి పెట్టుకోండి.. ఆ సమయంలో వున్న సాక్షుల పేర్లు, ఫోన్ నెంబర్లను రాసిపెట్టుకోండి.

ఉదా : ఒక నర్సింగ్ ప్రొఫెసర్ వద్ద ఉద్యోగమిప్పిస్తామని చెప్పి, మిమ్మల్ని నర్సింగ్‌హోమ్‌లో ఉద్యోగిగా మార్చడం. ఒక నానీగా ఉపాధి కల్పిస్తామని చెప్పి మిమ్మల్ని అసభ్య నృత్యాలకూ, వ్యభిచారానికి మళ్లించడం మొదలైవి.
మీకెలాంటి హక్కులూ లేవని బుకాయించడం.
మీరు ఎవరినుంచైనా సాయం కోరితే అక్కడి నుంచి వెళ్లిపోలేరని బెదిరించడం, లేదా
అక్రమ రవాణాదారుల్ని గుర్తించమని అడిగినపుడు అబద్ధం చెప్పమని కోరడం

**వేధింపులపై ఫిర్యాదు చేస్తే మీరు తప్పించుకోలేరా?**
వేధింపుల నుంచి రక్షణ కల్పించడానికి అనేక చట్టాలున్నాయి. మీకు వీసా పరమైన ఇబ్బందులున్నా కూడా మీరు రక్షణ కోరడంలో భయపడాల్సిన అవసరం లేదు. మీరొక ఇమ్మిగ్రేషన్ అటార్నీ సాయం తీసుకోవచ్చు. అయితే ఆ వ్యక్తి మీ యజమాని కోసం పనిచేసేవారు కాకుండా చూసుకోండి.
మీరు అక్రమ రవాణా, లేక రేప్ లేదా లైంగిక వేధింపుల బాధితులని భావిస్తే ఒక ప్రత్యేక వలసేతర పొందడానికి అర్హులవుతారు కూడా! ఉదా : 'టి' (అక్రమ రవాణా బాధితులకు), 'యు' (మానవ అక్రమ రవాణాతోపాటు ఇతర సీరియస్ నేరాలకు) అనే తరహా వీసాలు మీరు తాత్కాలికంగా అమెరికాలో వుండేందుకు సహాయపడతాయి. ఈ వీసాలు అక్రమరవాణా బాధితులకు రక్షణ కల్పించడానికి ఉద్దేశించినవి. నిజానికి అమెరికాలో వుండేవారిలో చాలామందికి ఈ టి & యు వలసేతర వీసాల గురించి తెలియదు. ఈ సమాచారాన్ని మీరు అవసరమైనవారితో పంచుకోవడం అవసరం.

**అక్రమ రవాణా బాధితులకు ఎలాంటి సహాయం, సేవలు లభిస్తాయి ?**
అమెరికా ఫెడరల్ చట్టాలు, రాష్ట్రాల చట్టాల ప్రకారం అక్రమ రవాణా బాధితులకు పలు తరహాల ప్రయోజనాలు, సేవలు, వీసా పరమైన మినిహాయింపులు లభిస్తాయి. వైద్య సేవలు, దంత సంరక్షణ, మానసిక ఆరోగ్య సేవలు, వసతి, వీసాల విషయంలో న్యాయసాయం, ఉద్యోగం పొందడంలో సాయం, ప్రజా ప్రయోజనాలు మొదలైన అంశాల్లో సహాయం చేయడానికి అమెరికాలో అనేక సంస్థలు పనిచేస్తున్నాయి.

## మరింత సమాచారం కోసం కింది వెబ్‌సైట్లను వినియోగించుకోండి

- వీసా దరఖాస్తు విధానం, మీ అమెరికన్ వీసా కోసం usvisas.state.gov
- మానవ అక్రమ రవాణా www.state.gov./j/tip
- జె1 వీసా ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ : j1visa.state.gov
- సమానత్వం, జాతి, రంగు, మతం, లింగం, గర్భధారణ, జాతీయత, వయసు (40 ఏళ్లు దాటడం), వైకల్యం లేదా జన్యు సమాచారం మొదలైన పలు తరహాల వివక్షల నుంచి మీ హక్కుల్ని కాపాడుకోవడం, వివక్షల గురించి ఫిర్యాదులు చేయడానికి
- మీరు పనిచేసే ప్రదేశంలో రక్షణ పొందే హక్కులు, ఒకవేళ ఉద్యోగంలో మీకు భద్రత లేదని, మీ కార్యాలయాన్ని తనిఖీ చేయమని కోరడానిక : www.osha.gov.
- మీ యజమాని నుంచి చెల్లించబడని వేతనాలను పొందడానికి webapps.dol.gov/wow
  మీ పనికి హేతుబద్ధమైన వేతనాలు పొందడానికి, వేతనానికి సంబంధించిన ఫిర్యాదులు చేయడానికి www.dol.gov/WHD/ immigration
- మీ పౌరసత్వం స్థితిని బట్టి మీరు వివక్షల బారిన పడకుండా కాపాడుకునే హక్కులు, వివక్షలపై ఫిర్యాదులు చేయడానికి: www.justice.gov/crt/filing-charge.
- మీ వేతనాల పెంపు, విధి నిర్వహణ స్థితిగతుల్ని మెరుగుపరచడంపై ఇతర ఉద్యోగులతో కలిసి నడిచే హక్కు, వీటిపై ఫిర్యాదులు చేయడానికి : www.lrb.gov.
- ఆరోగ్య భీమాకు సంబంధించి మీ హక్కులు, బాధ్యతలు, మినహాయింపుల గురించి తెలుసుకోవడానికి localhelp.healthcare. gov (English), ayudalocal.cuidadodesalud.gov. (Spanish)

**చిట్కాలు (టిప్స్)**

అమెరికాలో మీరు పనిచేసినంత కాలం పలు విషయాలపై లిఖితపూర్వకంగా మీకంటూ ఒక రికార్డు తయారుచేసుకోవడం మంచిది. ఒక నోట్‌బుక్‌లో మీరు ఎన్ని రోజులు, ఎన్ని గంటలపాటు పనిచేశారు. ఎంత మొత్తం ఆదాయంగా పొందారు. ఏయే తేదీల్లో వేతనాలు అందుకున్నారు. మీ పేచెక్ నుంచి జరిగిన మినహాయింపులు, అందుకుగల కారనాలను రాసిపెట్టుకోండి.

## SAMPLE WEEKLY WORK LOG

| Employee: | Supervisor: |
|---|---|

| Date | Activities | Hours | Payment |
|---|---|---|---|
| | | In:_________<br>Out: _________<br>Total: _________ | |
| | | In:_________<br>Out: _________<br>Total: _________ | |

This pamphlet was created pursuant to section 202 of the William Wilberforce Trafficking Victims Protection Reauthorization Act of 2008, Public Law 110-457.